# గంజాయివనంలో తులసి

**కొండవలస శ్రీనివాసరావు**

నాకు తెలుసు ఇది కేవలం కక్షసాధింపు చర్యగానే జరిగిందని.

ఎంత ప్రయత్నంచేసినా నాకు ఆ ఊరికే డెప్యూటీ వార్డెన్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు.

పోస్టులు తక్కువ. క్యాండిడేట్లు ఎక్కువ. ఉన్న డెప్యూటీ వార్డెన్ పోస్టులకై వేలం వెర్రిగా ఎంత ఖర్చయినా సరే లెఖ్ఖ చేయక తమవంతు ప్రయత్నాలు చేసి తమ స్థానాలు నిలుపుకోవడం పరిపాటి అయిపోయింది.

ప్రస్తుతం నేను పనిచేసే ప్లేసు మంచి ఫెచ్చింగ్ ప్లేసు అవడంవలన, హాస్టల్‌లో ఎన్ని అవకతవకలు జరిగినా ఎవరూ పట్టించుకోని ప్లేసది. ఉన్న స్టేషన్‌నులన్నింటిలోకి అదే పెద్ద హాస్టలు అవడంచేత, ఎంత కక్కుర్తిపడ్డైనాసరే బోల్డంత గడించవచ్చుననే పేరు ఉన్న స్టేషన్ అది.

నాకంటే ముందుపని చేసిన వార్డెన్ అతి తక్కువ కాలంలోనే మంచి బంగళాలాంటి ఇల్లు కట్టించు కున్నాడు. అందుకే ఆ ప్లేసుకు అంతటి కాంపిటిషన్.

నా సిన్సియారిటీ, రెగ్యులారిటీ పై అధికారులకు తెలిసి ఉండడంచేత నేను ఆ స్టేషన్‌లో డెప్యూటీ వార్డెనుగా పదేళ్ళు పనిచేశాను.కానీ ఇప్పుడీ స్టేషన్‌లో డెప్యూటీ వార్డెన్‌గా పనిచేయడానికి, మంత్రులు, ఎం.పిలు లెవెల్లో రికమండేషన్లు చేయించుకొని నా ప్లేసులోకి రావడానికి ప్రయత్నించారు. ఫలితంగా నన్నా ఊరినుండి ట్రాన్స్‌ఫర్ చేశారు.

నేను వార్డెన్ కమ్ టీచర్ అవడంవలన తిరిగి నన్ను వార్డెన్ కమ్ టీచర్‌గా బదిలీ చేశారు.

కొత్త ప్లేసు స్కూలుకు వెళ్ళి ముందు హెడ్మాష్టర్‌కు జాయినింగ్ రిపోర్టు ఇచ్చి అసిస్టెంటు టీచర్‌గా జాయిన్ అయ్యాను.

నా ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకున్న నేను కొత్త ప్లేసులో జాయిన్ అయ్యే హెడ్మాష్టరుకు ఎంతమాత్రం ఇష్టంలేదు.

నా జాయినింగ్ రిపోర్టు తీసుకుంటూ ''ఇక్కడ మీరు అనుకునేంత సుళువుగా పనిచేయలేరు'' అంటూ చిన్న విషపు నవ్వు నవ్వాడు హెడ్మాష్టరు. అతని మాటను నేను పెద్దగా పట్టించుకోలేదు.

నేను తనతోపాటు చిన్న పొలిటికల్ నవ్వు నవ్వేశాను.

''టీచర్‌గా జాయిన్ అయిపోయాను కదా. అయినా తిన బోతూ రుచి అడగడం దండగ'' అన్నాను.

''సరే చూద్దాం'' అన్నారు హెడ్మాష్టరు.

టీచర్‌గా జాయిన్ అయ్యాను గానీ డెప్యూటీ వార్డెన్‌గా చార్జి తీసుకోలేకపోయాను. కారణం నాకు డెప్యూటీ వార్డెన్‌గా చార్జి అప్పగించవలసిన అప్పలస్వామి సెలవులో వున్నాడు. నేను డెప్యూటీ వార్డెన్‌గా జాయిన్ అవుతానని తెలిసే అప్పలస్వామి హెచ్.ఎమ్ గారి సలహాతో సెలవు పెట్టాడని తరువాత తెలిసింది. అందుకే డెప్యూటీ వార్డెన్‌గా ఆ దినం జాయిన్ కాలేకపోయాను.

ఇన్‌ఛార్జి వార్డెన్ వద్ద పూర్తి చార్జి లేనందున అప్పలస్వామి సెలవు తరువాత జాయిన్ అయ్యేవరకు ఆగవలసి వచ్చింది. సెలవు నాలుగు రోజులే కదా పెట్టాడు. ఇంతలో తొందరెందుకని అప్పల స్వామి వచ్చే వరకు ఆగాను.

హాస్టల్‌లోని సరుకులన్నీ సర్దుకొని నాలుగవ రోజు రికార్డ్సు అన్నిటితో సెలవు తరువాత వచ్చాడు డెప్యూటీ వార్డెన్ అప్పలస్వామి.

''మీరేనా శార్వాణి గారు. డెప్యూటీ వార్డెన్‌గా చార్జి తీసుకోవడానికి వచ్చారు... అసలేముందని చార్జి ఇచ్చి పుచ్చుకోవడానికి'' అంటూ నిర్లక్ష్యంగా నవ్వాడు అప్పలస్వామి వార్డెన్.

''ఏది వున్నా లేకపోయినా ఫార్మాలిటీ ప్రకారం ఉన్నంతలో చార్జి ఇవ్వండి...'' అన్నాను.

''ఆడవారు మీకు తెలీదు. ఇది చాలా కాంప్లికేటెడ్ ప్లేసు. మగవాడినైనందున ఇలా నెట్టుకొస్తున్నాను''

''ఎలాగూ వచ్చేశాను కదా... ఏది ఎలా జరగాలని ఉంటే అలాగే జరుగుతుంది గానీ, ముందా డెప్యూటీ వార్డెన్‌గా నాకు పూర్తి చార్జి అప్పగించండి'' కాస్త కటువుగానే అన్నాను. అయినా ఇలాంటి సందర్భాలలో కటువు కన్నా కాస్త మంచిమాటలతోనే ప్రవర్తించి చార్జి తీసుకోవాలనిపించింది.

''సరే మీరు ఉన్నంతలో చార్జి తీసుకుంటానంటే నాకేం అభ్యంతరం లేదు. ఎటొచ్చి ఆడవారు కదా, ఈ తిప్పలన్నీ మీరు పడలేరని చెప్పాను...'' అన్నాడు అప్పల స్వామి.

''నిండా మునిగాక చలని బాధపడే రకం కాదు నేను'' అన్నాను.

అనుకున్న ప్రకారం ఆ దినం అప్పలస్వామి వార్డెన్ నుండి డిప్యూటీ వార్డెన్‌గా చార్జి తీసుకున్నాను. ఇలా నేను కొత్త ప్లేస్‌లో వార్డెన్ కమ్ టీచర్‌గా జాయిన్ అయి పెద్దగా రిలాక్స్ అయ్యాను. ఆ దినం అఫిషియల్స్‌తో కలవాలని హెడ్ క్వార్టర్స్ వెళ్ళాను.

మా ప్రాజెక్టు ఆఫీసర్ మంచివాడే. ''కొత్త ప్లేస్‌లో జాయిన్ అయ్యారు కదా... జాగ్రత్తగా డ్యూటీ చేసుకొం''డని నాతో ప్రాజెక్టు ఆఫీసరు అన్నాడు.

''ప్లేసు ఏదైనా డ్యూటీ తప్పదుకదండీ... అయినా సిన్సియర్‌గా పనిచేయడానికి ప్రయత్నిస్తా''నని ప్రాజెక్టు ఆఫీసర్‌తో అన్నాను.

''నాకు తెలుసు మీరు మీ డ్యూటీ సక్రమంగానే చేస్తారని. అందుకే మిమ్మల్ని అటువంటి ప్లేసుకు ట్రాన్స్‌ఫర్ చేశాము'' అన్నాడు ప్రాజెక్టు ఆఫీసర్.

''థ్యాంక్యూ సార్...'' అంటూ అక్కడి నుండి బయటపడి మా ఆఫీస్ సూపరిండెంట్ గార్ని కలిశాను.

''శార్వాణి గారు కొత్తప్లేసులో జాయిన్ అయిపోయారు కదా... జాగ్రత్తగా పనిచేసుకోండి...'' అన్నాడు మా ఆఫీస్ సూపరిండెంటు.

''అలాగే సార్...'' అంటూ స్టాక్ తీసుకొనే గోడౌనుకు బయలుదేరాను.

త్రోవలో ఓ అపరిచిత వ్యక్తి చిన్నగా నవ్వుతూ నాకేసి వస్తుండడం గమనించి, 'వీడెవడో రోమియో' అనుకుని అనుమానంగా అతన్ని చూశాను.

''మీరేకదా మేడమ్ కొత్తగా జాయిన్ అయిన డెప్యూటీ వార్డెన్...'' అంటూ దగ్గరగా వచ్చాడు.

''అవును... మరి మీరెవరు...'' అని అడిగాను.

''నేను గోవింద్ అని.... నేను మీ నుండి బియ్యం, సరుకులు తీసుకోవడానికి వచ్చాను...''

''నా దగ్గర సరుకులు తీసుకోవడమేమిటి...?'' అర్థం కాక అడిగాను.

''అదే మేడమ్...లోగడ వార్డెన్ మీతో ఏం చెప్పలేదా... అయినా నేను చెపుతానులెండి...'' అంటూ...

''మీరు గోడౌన్ నుండి తీసుకెళ్ళే సరుకులు, బియ్యం కొంత నాకు ఇస్తే అందుకు తగిన డబ్బు ఇస్తాను. ఇది ఇక్కడ మామూలే... మీరేం కంగారుపడకండి...'' అన్నాడు.

''నాన్సెన్స్...నేను కంగారుపడటం ఏమిటి? సరుకులు, బియ్యం పిల్లలకోసం గానీ, మీలాంటి వారికి అమ్మకానికి కాదు... అయినా నేను మీరు అనుకునేటట్టు సరుకులు అమ్ముతా నని ఎందుకనుకున్నారు...?'' అన్నాను.

''మీరు ఒట్టి అమాయకుల్లా ఉన్నారు... ఇక్కడ లోగడ పనిచేసేవారంతా తీసుకున్న స్టాక్‌లో కొంత నాకు అమ్మే వారు. వారు నెలంతా పడిన కష్టానికి తగిన ఫలితం పొందొద్దు... మరి అందుకే మీరు తీసుకున్న స్టాకులో కొంత నాకు ఇవ్వండి'' అన్నాడు.

''అయినా ఇలా పిల్లల సరుకులు అమ్ముకుంటే మరి పిల్లల గతేంకాను... వారి పొట్టకొట్టి అమ్మే సొమ్ముతో పబ్బం గడుపుకునేదాన్ని కాను...'' అన్నాను.

''మీరొట్టి అమాయకుల్లా ఉన్నారు.... కాకపోతే మీరు పిల్లలకింద పడిన కష్టానికి తగిన ఫలితమేది...?'' అన్నాడు.

''ఏం మాకు ప్రభుత్వం జీతాలు ఇవ్వలేదా... మరి అటువంటప్పుడు పిల్లలకు ఇచ్చే సరుకులు అమ్ము కునేటువంటి దానిని కాను... ఇకపై ఎప్పుడూ ఇలాంటి పనులకై నా దగ్గరకు రాకండి...'' చీదరించాను.

''అయితే మీ ఖర్మ...'' అంటూ అక్కడి నుండి వెళ్ళి పోయాడు.

ఎదుటివారికి తగినట్లు నడుచుకోకపోతే... ఇలాంటి చీత్కారాలే తగుల్తాయి. ఇవన్నీ ఇందులో మామూలే. విధి నిర్వహణలో ఎటువంటి ఒడిదుడుకులైనా ఎదుర్కో వాలనే తత్వం నాది.

పాత స్టాకు పురుగుల బియ్యం ఇవ్వబోయాడు గుమాస్తా. ఈ పురుగుల బియ్యం పిల్లలకిస్తే వారి ఆరో గ్యం ఏంకాను... ఫ్రెష్ స్టాక్ ఇవ్వండి అని బియ్యం, పప్పులు, నూనె, సబ్బులు, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు వగైరాలు ఉన్నంతలో మంచివి తీసుకున్నాను. గుమాస్తా కాస్తా గుర్రుగా నావంక చూశాడు గానీ, ఏమి చేయలేక మనసులోనే విసుగుకున్నాడు.

'పిల్లలకిచ్చే సరుకులు మంచివి ఇవ్వడానికి వారికున్న స్వార్థం ఏమిటో ఆ భగవంతుడికే తెలియాలి...'' అను కున్నాను. సరుకులన్నీ తీసుకొని హాస్టల్‌కు వెళ్ళాను. సరు కులు స్టాకు రిజిష్టర్‌తో టాలీ చేసుకున్నాను. పిల్లలకు బట్టలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు, సబ్బులు వగైరాలన్నీ పంచిపెట్టాను. తృప్తిగా ఊపిరిపీల్చుకుని ఇంటి దారి పట్టాను.

❖ ❖ ❖

పిల్లలకు భోజనాలు వడ్డిస్తుంటే అందరికి సరిగా పంచే టట్టు పర్యవేక్షిస్తున్నాను. ''మీరు వచ్చిన దగ్గరనుండి పిల్లలు కడుపునిండుగా తృప్తిగా భోంచేస్తున్నారు మేడమ్'' సహాయకుడు అన్నాడు.

''పిల్లలకోసమే కదా ఇదంతా...'' అన్నాను. పిల్లల పరీక్షలు జరుగుతున్నందున త్వరగా భోంచేసి హాస్టల్‌లో రౌండ్సు తిరిగి పిల్లలు సక్రమంగా చదివేటట్టు చేశాను. నాకు సహాయంగా కండక్టర్స్ కర్రెమ్మ నాతో ఉంది. నేను కర్రెమ్మతో పాటు పిల్లల దగ్గిర పడుకొని, వేకువజామునే పిల్లలను లేపి చదివించాను. ఇలా పిల్లలు బాగా చదివి పరీక్షలకు బాగా ప్రిపేరు చేయించాను.

''లోగడ వార్డెన్ ఇవేవి సరిగా చేసేవారు కాదు మేడమ్...'' కర్రెమ్మ అంది.

''పిల్లలకు ఈ సదుపాయాలన్నీ చేయడానికే నన్నిక్కడ వేశారు కర్రెమ్మ... నా డ్యూటీ నేను చేస్తున్నాను... ఇందులో నే చేసిందేమీ లేద''న్నాను.

''అయినా మీరు చేసేటట్టు ఎవరూ చేయరు తల్లీ... పిల్ల బాగుకోసం నీవు చేస్తున్న ఈ పనికి ఆ భగవంతుడ మిమ్మల్ని చల్లగా చూస్తాడమ్మా'' అంది కర్రెమ్మ.

ఈపాటి దానికే ఇంతగా భ్రమిసిపోతున్నారే... లోగడ ఎంతగా పిల్లలను వంచించారో తలచుకుంటే నాకెంతో బాధ అనిపించింది.

❖ ❖ ❖

హాస్టల్‌లోని కార్యక్రమాలన్నీ ముగించుకొని ఇంటికి చేరి భోంచేసి పక్క చేరేసరికి రాత్రి పదిగంటలయింది.

ఇంతలో ఎవరో పిలుస్తున్నట్టు కాలింగ్ బెల్ మోగింది.

ఈ రాత్రప్పుడు ఎవరా...?అనుకుంటూ కిటికి నుండి వెలుపలకు చూశాను. ఎవరో వ్యక్తి పిలుస్తున్నాడు.

తేరిపార చూశాను... ఓ.... అప్పారావు వార్డెన్... పక్క హాస్టలు డెప్యూటీ వార్డెను. ఈ రాత్రప్పుడు ఎందుకు వచ్చాడో అనుకుంటూ తలుపు తెరిచాను. నావెంటే కర్రెమ్మ కూడా వచ్చింది.

''ఈ రాత్రప్పుడు ఇలా వచ్చారేంటి...? రండి కూర్చోండి''కుర్చీ చూపించి నేనో కుర్చీలో కూర్చున్నాను.

''పనులన్నీ ముగించుకొని వచ్చేసరికి ఇంత రాత్ర యింది... మీకు ఇబ్బంది కలిగించి ఉంటే....'' అనేసరికి.

''అబ్బబ్బే ఇందులో ఇబ్బందేం లేదు గానీ ఉదయం కలిసి మాట్లాడవచ్చు కదా... ఇంతరాత్రివేళ అంత అర్జంటు పనేంటో'' అని అన్నాను.

''అర్జంట్ మేడమ్... రేపు మా స్కూలు ఇన్స్‌పెక్షన్ ఉంది. మీతో కొంచెం పని ఉంది. మీరు ఆ మాత్రం నాకు సహాయం చేస్తే నాకెంతోమేలు చేసినవారవుతారు'' నాన్చుతూ అన్నాడు.

'కోరరాని కోరిక ఏదో కోరడు కదా...' అనుకొని ''కర్రెమ్మ కాస్త మంచినీళ్ళు తెచ్చిపెట్టు...''అని ''ఇప్పుడు చెప్పండి...'' అన్నాను.

''ఎలా చెప్పాలా అని ఆలోచిస్తున్నాను... అయినా చెప్పక తప్పదు. అందుకు మీరంగీకరిస్తే నాకెంతో ఆనం దంగా ఉంటుంది...'' అన్నాడు.

'వీడేదో పెద్ద సమస్యే తెచ్చినట్టున్నాడని తలచి...

''అట్టే సస్పెన్స్‌లో

## విజేత

చెక్కను జయించాలని
దాని గొంతులోకి
సీసం ఒంపాడు అతను
పెన్సిల్‌గా మారి
అతణ్ణే జయించింది
చెక్క

## అభినందన

చినుకుల రాగాలు సారించి
సంగీత కచేరీ చేస్తూ
నింగి
కొమ్మల చేతులతో
కరతాళ ధ్వనులు చేస్తూ
చెట్లు


## ప్రతిదీ

ప్రతి నవ్వూ
ఓ పరిమళం
ప్రతి పువ్వూ
ఓ దరహాసం
కన్నీటి పట్టకంలోంచి
ప్రయాణించిన
ప్రతి అనుభవమూ
ఓ సురచాపం
ప్రతి యేటా
ఓ పులకరం
ప్రతి చూపూ
ఓ కలవరం
హృదయ కేదారంలో
మొలకెత్తే
ప్రతి ప్రణయమూ
ఓ మధువనం

✻ ✻ ✻

మొలకెత్తిన ప్రతి మోసూ
ఒక ఆశా విహంగం
వెలిగించిన ప్రతిదివిటీ
ఒక చైతన్య తరంగం
నవ జాత శిశువు
తొలి రోదనం
రేపటి వసంతం కోసం
నేటి వాగ్దానం

సి.హెచ్.వి.బృందావనరావు



విజయవాడ ప్రజాసాహితి సాహిత్య సభల్లో కె.ఆంజనేయకుమార్ కవితాసంపుటి 'మీకు దగ్గర్లోనే...' ఆవిష్కరిస్తున్న డా॥ నందిని సిధారెడ్డి. చిత్రంలో ప్రజాసాహితి ఎడిటర్ కొత్తపల్లి రవిబాబు తదితరులు వున్నారు.

పెట్టక అడిగేదేదో తొందరగా అడగండి...'' అన్నాను.

కర్రెమ్మ తెచ్చిన నీళ్ళు గడగడ తాగి కాస్త నెమ్మది పడ్డాడు.

''మరెందుకు డైరెక్టుగా విషయంలోకే వస్తానంటూ... మరేం... మీ హాస్టలు నుండి ఓ పది పదిహేనుమంది పిల్లలను నాతో పంపిస్తే వారిని రేపు ఇన్స్పెక్షన్‌లో బోగస్ పిల్లలకు బదులుగా హాజరుపరిచి ఇన్స్పెక్షన్ కాగానే తిరిగి వారిని మీకు అప్పగిస్తాను... లేదా మీరు సర్దుకుంటానంటే రికార్డు షీట్లు హెచ్.ఎం దగ్గర తీసుకొని నా స్కూల్లో చేర్పించి హాస్టల్‌లో చేర్పిస్తాను... ఇలాంటివి మామూలే... మీరేం కంగారుపడకండి...'' అన్నాడు.

అప్పారావు వార్డెన్ మాటలకు నా నోటివెంట మాట రాక నిశ్చేష్టునయ్యాను...

కొంత తెఱిపి చేసుకొని ఇదేం పనండి...బోగస్ పిల్లల కింద జమచేయడానికి నా పిల్లలే దొరికారా... అయినా మీరెటువంటి పనిచేస్తున్నారో తెలిసే చేస్తున్నారా... ఇలా బోగస్ పిల్లలను చూపించి మీ పబ్బం గడుపుకునేందుకు మీకు సిగ్గుగా లేదూ...? మీరు మిక్కిలి అవసరమైతే వారి రికార్డు షీట్లు కూడా తీసుకెళ్ళిపోతానంటున్నారు... మరి ఇక్కడ నా హాస్టల్ గతేంటో ఆలోచించారా...? ఏమైనా మీరు చేసే పని చాలా ఘోరంగా ఉంది...అయినా నా పిల్లలెవర్నీ మీతో పంపేది లేదు...'' ఖచ్చితంగా చెప్పేశాను. ఏదో చెప్పబోయాడు...

''ఇంకేం వినదలచుకోలేదు... దయవుంచి ఇక్కడి నుండి ముందు వెళ్ళిపోండి... కాస్త కటువుగానే'' అన్నాను.

చేసేదిలేక తలవంచుకొని వెళ్ళిపోయాడు అప్పారావు వార్డెన్.

''మంచిపనే చేశారమ్మ... ఇంతవరకు ఎవరూ చేయని వంచి మంచి పనులే చేస్తూ, పిల్లల బాగుకోసం పాటుపడుతున్నారు... మీకా భగవంతుడు చల్లగా చూస్తాడు...'' అంది కర్రెమ్మ.

''అయినా ఇది నా బాధ్యత కర్రెమ్మ... ఇంతగా మనుషులు ఎలా ప్రవర్తిస్తారో గానీ, ఇలాంటివి క్షమించ రాని పనులు'' అన్నాను.

''మీలా అందరూ ప్రవర్తిస్తే దేశం ఎప్పుడో బాగుపడేదమ్మ... ఇలాంటి మనుషులుండబట్టే గవర్నమెంటోళ్ళు ఎన్ని మంచిపనులు చేసినా కానరాకుండా ఉంది...'' అంది కర్రెమ్మ.

''ఎవరో చేస్తారని చూసేకంటే మనమే ముందుగా మంచి పనులు చేసుకుంటూ పోవాలి కదా... సరే చాలా రాత్రయింది పోయి పడుకో'' అని చెప్పి నిద్రకై పక్క చేరిన నాకు ఈ ఆలోచనలతోనే తెల్లారింది.

కాలం మనకోసం ఆగదు. ఎవరెలాపోనీ తన పని తాను చేసుకుపోతుంది. అయినా తాను చేసిన పనులే తనను దిశ చూపిస్తూ నడిపిస్తుంది కాలం.

''మన శార్వాణి గారికి అసిస్టెంటు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ప్రమోషన్ ఇచ్చారట...''

''అవును మన కొలిగ్ శార్వాణికే అసిస్టెంటు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ప్రమోషనిచ్చారు...'' అన్నాడు అప్పల స్వామి.

''ఎందుకు ప్రమోషన్ రాదు... ఆమె భర్త సెక్రటేరియట్‌లో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారట...'' అన్నాడు బైరాగి వార్డెన్?

''అలా కాదు...ఆమె మొదటి నుండి సిన్సియర్, స్ట్రిక్ట్ అండ్ హానెస్ట్‌గా పనిచేస్తున్నందుకే ప్రమోషన్ వచ్చింది. కానీ మీరనుకునేటట్టు మరో వక్రమార్గాన రాలేదు'' అన్నాడు వెంకటరావు వార్డెన్.

''అది సరే...ఎలా ప్రమోషన్ వచ్చినా మనమీదకే బాస్‌గా వచ్చింది కదా... మనల్ని వేపుకు తినదూ... ఇప్పు డెలా...'' అన్నాడు నీలకంఠం వార్డెన్.

''ముందు మన బాస్‌గా జాయిన్ కానీ, తరువాత ఏంచేయాలో అదే చేద్దాం...'' లోతుగా ఆలోచిస్తూ అన్నాడు జగన్నాథం వార్డెన్.

''ఏంచూసేది ఆమె పనివాడితనం మనకు తెలియనిదా... ఏమాత్రం తేడావచ్చినా మన పని శంకరగిరి మాన్యాలే...'' అన్నాడు అప్పన్న వార్డెన్.

శార్వాణి ప్రమోషన్ గురించి మండలంలోని వార్డెన్లు అందరూ ఇలా ఆలోచిస్తున్నారు.

ఆరోజు అసిస్టెంటు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గాజాయిన్ అయింది శార్వాణి మేడమ్.

తన పరిధిలోని వార్డెన్లందరూ ఏంచెపుతుందో ఈ మీటింగ్ పెట్టింది... అని ఉత్కంఠతో చూస్తున్నారు వార్డెన్లు. మీరంతా నన్ను ఎరుగుదురు. అలానే మీ అందరి గురించి నాకు బాగా తెలుసు.కొత్తగా పరిచయాలు అక్ఖర లేదు అనుకుంటున్నాను.

''లోగడ మనమంతా కొలీగ్స్‌గా పనిచేశాం. కానీ ఇప్పుడు నాకు మీ అందరిపై బాస్‌గా అదే అధికారిగా ప్రమోషన్ ఇచ్చారు. తెలియని దగ్గిర సులువుగా పని చేయవచ్చు. కానీ మీ అందరి సంగతి తెలిసే నేను నా పని సక్రమంగా నెరవేర్చుకో ప్రయత్నిస్తాను.

లోగడ విషయాలన్నీ మరచిపోదాం. ఇప్పటి నుండి మన డ్యూటీ నీతి, నిజాయి తీతో పనిచేసుకుందాం. అలా పిల్లల అభివృద్ధికి పాటు పడుతూ ఆదర్శంతులుగా నిలిచేందుకు ప్రయత్నిద్దాం. అందుకు మీ అందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాను...'' సెలవు అని శార్వాని గారు వార్డెన్ల నుద్దేశించి ఉపన్యసించారు.

తమపై పాత కక్షలతో కక్ష తీర్చుకుంటారేమో అని భయపడిన వార్డెన్లు, శార్వాణి గారి మాటలతో ఎంతో ఆనందించారు. ''మేమంతా ఏకతాటిపై నిలబడి మీకు తప్పక సహకరిస్తాం మేడమ్...'' ముక్తకంఠంతో అన్నారు వార్డెన్లందరూ. ■